


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 214 | సోమవారం 20 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల : 05

# దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి



- పారదర్శకంగా ఉంటున్నాం
- ప్రజలకు నిజాలు చెబుదాం
- పార్టీ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- వాస్తవాలను తెలియచేయడం ప్రధాన బాధ్యత
- ప్రభుత్వంపై, కూటమి పార్టీలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- వాటిని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాల్సిందేనని నేతలకు సూచన
- ప్రజలకు సంక్షేమం-అభివృద్ధి అందించే విషయంలో రాజీ పడకుండా పరిపాలన సాగిస్తున్నాం

**అమరావతి**

ప్రజలకు సంక్షేమం, ప్రభుత్వ సేవలు, రాష్ట్రాభివృద్ధి విషయంలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని కానీ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి తాజా రాజకీయ పరిణామాలపై సమీక్షించారు. ఈ నెల 29వ తేదీన పార్టీ కొత్త కార్యవర్గం బాధ్యతల స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ముఖ్యమంత్రికి నేతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులున్నా వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూనే ప్రజలకు సంక్షేమం-అభివృద్ధి అందించే విషయంలో రాజీ పడకుండా పరిపాలన సాగిస్తున్నామని సీఎం అన్నారు. ఈ విషయాలను ప్రజలకు వివరించాలని నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. కొందరు ప్రభుత్వం మీద -

మిగతా3లో



## ఎక్స్‌ప్రెస్‌వేలు ప్రమాద కారిడార్లు కాకూడదు

- సుప్రీంకోర్టు పాన్ ఇండియా గైడ్‌లైన్స్
- జాతీయ రహదారులపై భారీ వాహనాల పార్కింగ్‌కు పూర్తి నిషేధం
- అనధికార దాబాలు, హోటళ్లు 60 రోజుల్లో తొలగించాలి
- 75 రోజుల్లో అమలు నివేదిక సమర్పించాలని కేంద్రానికి ఆదేశం



## నిషేధిత జాబితాలో 1.95 కోట్ల ఎకరాలు!

- రాష్ట్రంలో కొన్నేళ్లుగా తీవ్ర అవస్థలు పడుతున్న అన్నదాతలు
- వెబ్‌లాండ్ గణాంకాల ప్రకారం మొత్తం భూముల విస్తీర్ణమే 3.3 కోట్ల ఎకరాలు
- మొత్తం భూముల్లో నిషేధిత జాబితాలోనే ఉన్న 59శాతం
- అవసరాలకు భూములు అమ్ముకోలేక అన్నదాతల అవస్థలు

**అమరావతి**

ఏపీలో నిషేధిత జాబితాలో 59 శాతం భూమి ఉందని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. అంటే దాదాపు 1.95 కోట్ల ఎకరాలు 22ఎ లో ఉన్నాయి. వాటిలో దేవాదాయ, వక్ఫ్ భూముల తో పాటు పట్టా భూములు సైతం ఉన్నాయి. శాఖల మధ్య భూముల లెక్కల్లో తేడాలు, ఎంట్రీలో లోపాలు, సమన్వయలోపంతో నిషేధిత జాబితాలో చేరిన పట్టాదారులకి ఇబ్బందులు తప్పట్లేదు. 22ఎ నిషేధిత జాబితాలోని భూముల విస్తీర్ణం 1.95 కోట్ల ఎకరాలుగా రిజిస్ట్రేషన్, -

మిగతా3లో



## పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

- రెండు ట్యాంకర్ల దాడిపై ఇరాన్‌కు భారత్ హెచ్చరిక
- రెండు భారతీయ ముడి చమురు నౌకల్లో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు
- ఇలాంటి సంఘటనల వల్ల పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

## మా హక్కులను కాలరాసేందుకు నువ్వెవరు?



- ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ సూటి ప్రశ్న
- ఏ నేరం కింద ఈ మాట చెబుతున్నారో వెల్లడించడం లేదు
- ఒక దేశం హక్కులను లాక్కోవడానికి ఆయన ఎవరు..?
- ఇరాన్ తన అణు సాంకేతికతను వినియోగించుకోకుండా అడ్డుకునేందుకు వాషింగ్టన్‌కు ఎలాంటి చట్టపరమైన హక్కు లేదు



## బాణసంచా పరిశ్రమలో ఘోర ప్రమాదం

- 22 మంది మృతి
- తమిళనాడులోని విరుద్‌నగర్‌లోని బాణసంచా పరిశ్రమలో పేలుడు
- పలువురికి తీవ్ర గాయాలు
- మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

# చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి

- రాష్ట్రంలో 6 ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు
- చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రాల ఏర్పాటు
- విధి విధానాలను నిర్ణయించిన ప్రభుత్వం
- ఆరు ప్రాజెక్టుల ద్వారా 84 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్
- రెండు కొత్త ప్రాజెక్టులకు టెండర్



**అమరావతి**

రాష్ట్రంలో విజయవాడ, తిరుపతిలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే రాజమహేంద్రవరం, నెల్లూరు, కర్నూలు, కడపలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రాల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియను నూతన పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (నెడ్‌క్యాప్) పూర్తి చేసింది. అయితే ఈ 6 ప్రాజెక్టుల ద్వారా 84 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కానుంది. ఈ తరహా ప్లాంట్ల కోసం రోజుకు దాదాపు 4,693 టన్నుల చెత్త అవసరమని అంచనా ఉంది. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల ద్వారా 2027 నాటికి విద్యుత్ ఉత్పత్తి చేయాలన్నది ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇప్పటికే టెండర్లు పూర్తయిన ప్రాజెక్టుల నుంచి వచ్చి నేరుగా విద్యుత్?ను కొనుగోలు చేసేందుకు డిస్కంలు -

మిగతా3లో



## టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

- అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా శిక్ష అనుభవిస్తుంది
- బంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డ ప్రధాని నరేంద్ర మోదీ
- టీఎంసీ మహిళలకు ద్రోహం చేసిందని ఆరోపణలు
- అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆగ్రహాన్ని టీఎంసీ ఎదుర్కోవాల్సి వస్తుందని ఫైర్
- టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోంది

## కాంగ్రెస్ పార్టీని, వారి మిత్రపక్షాలను

# మహిళలు క్షమించరు

- ప్రతిచోటా 50 శాతం సీట్లు పెరుగుతాయి:
- డీలిమిటేషన్‌ను ఎందుకు అడ్డుకుంటున్నారో విపక్షాలు స్పష్టంగా చెప్పాలని
- దిల్లీలో కేంద్ర మంత్రులు, కూటమి నేతల మీడియా సమావేశం
- బిల్లును అడ్డుకుని మహిళలకు తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- గతంలో నాలుగుసార్లు డీలిమిటేషన్ చేశారు ఇవాళ కొత్తేం కాదు



**అమరావతి**

మహిళల ఆశలు, ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ చిదిమేసిందని కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కలసి దిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. బిల్లును అడ్డుకుని కాంగ్రెస్ పార్టీ ఘోరమైన పాపం చేసిందని రామ్మోహన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల ఆగ్రహాన్ని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు రుచి చూస్తాయని అన్నారు. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికి, పార్టీకి, ప్రాంతానికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. డీలిమిటేషన్‌ను ఎందుకు అడ్డుకుంటు న్నారో విపక్షాలు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ -

మిగతా3లో



## నేను కోలుకుంటున్నా.. మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు

పవన్ కల్యాణ్

- పవన్ కల్యాణ్ కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు
- సర్జరీ విజయవంతమైంది.. తన ఆరోగ్యం నిలకడగా ఉంది
- ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు

# నిషేధిత జాబితాలో 1.95 కోట్ల ఎకరాలు!

-మొదటిపేజీ తరువాయి

స్టాంపుల శాఖ లెక్క తేల్చింది. కానీ రెవెన్యూ శాఖ వెబ్‌లాండ్ గణాంకాలు చూస్తే రాష్ట్రంలో మొత్తం భూముల విస్తీర్ణమే 3.3 కోట్ల ఎకరాలుగా ఉంది. అంటే మొత్తం భూముల్లో 59 శాతం నిషేధిత జాబితాలోనే ఉన్నట్లుగా అర్థమవుతోంది. నిషేధిత భూములకు సంబంధించి రెవెన్యూ, దేవాదాయ, వక్ఫ్ శాఖల వద్ద ఉన్న జాబితాలకు, రిజిస్ట్రేషన్ శాఖ వద్ద ఉన్న జాబితాకు భారీ వ్యత్యాసం ఉంది. దీనికి తోడు డబుల్ ఎంట్రీలు సైతం అధికంగా ఉన్నాయి. ఇక ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్, న్యాయ వివాదాల్లో ఉన్న వాటితో పాటు రైతుల పట్టా భూములనూ చేర్చేశారు. దీన్ని నుంచి బయటపడలేక పిల్లల చదువులు, పెళ్లిళ్లు, అప్పులు, ఇతర అవసరాలకు భూములు అమ్ముకోలేక అన్నదాతలు కొన్నేళ్లుగా తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఒకటికి పదిసార్లు అర్జీలిస్తున్నా పరిష్కారం కావడం లేదు. రెవెన్యూ, దేవాదాయ, వక్ఫ్ శాఖల మధ్య సమన్వయలోపమే దీనికి ప్రధాన కారణం. ఎవరి లెక్కలు వారు వేస్తున్నారు. రెవెన్యూ ప్రక్షాళనలో భాగంగా 22ఎ జాబితాలో సంస్కరణలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 22ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూముల్ని విడుదల చేసేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం మిగిలిన వాటికి కూడా విముక్తి కల్పించే దిశగా మార్గదర్శకాలు రూపొందించింది. వెబ్‌లాండ్ 1.0 గ్రామాలకు సంబంధించి 22ఎ డేటాబేస్‌లో ఉన్న అన్ని పునరావృత నమోదుల్ని తొలగించాలని రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖను ఆదేశించింది. రీసర్వే పూర్తికాని గ్రామాల్లో పాత ఐజీఆర్ఎస్‌లో నమోదైనవే కొనసాగుతాయని పేర్కొంది.

**విచారణ చేసి ఆపై ఉత్తర్వులు:**

రైతులకు చెందిన 14 లక్షల ఎకరాల పట్టా భూముల్ని నిషేధిత జాబితాలో చేర్చినట్లు రెవెన్యూ శాఖ గుర్తించింది. వాస్తవానికి పట్టా భూములేవీ 22ఎ జాబితాలో ఉండకూడదు. అయినా రీసర్వే సమయంలో, వెబ్‌లాండ్ నవీకరణ సమయంలో పెద్దఎత్తున చేర్చారు. పట్టాభూముల్ని నిషేధిత జాబితా నుంచి తొలగించాల్సిన బాధ్యతను కలెక్టర్లకు అప్పగించింది. జులై 31వ తేదీలోగా మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.



పట్టా భూమిని 22ఎ జాబితాలో చేర్చాలంటే ఈకేవైసీ నోటీసు ఇచ్చాక విచారణ చేసి ఉత్తర్వులు ఇవ్వాలి. అప్పీలు గడువు 90 రోజులు ముగిశాకే నిషేధిత జాబితాలో చేర్చాలని స్పష్టం చేసింది.

వెబ్‌లాండ్ సమాచారం ప్రకారం రాష్ట్రంలో దేవాదాయ భూములు 97,000 ఎకరాలే ఉన్నాయి. కానీ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ వద్ద ఉన్న నిషేధిత భూముల జాబితాలో 7.9 లక్షల ఎకరాలుగా ఉంది. అంటే వాస్తవ విస్తీర్ణానికి ఏడు రెట్లు అధికం. దేవాదాయశాఖ మాత్రం 4.67 లక్షల ఎకరాలుగా చెబుతోంది. ఒక సర్వే నంబరులోని సబ్‌డివిజన్‌లో దేవాదాయ శాఖకు ఎకరం భూమి ఉంటే ఆ సబ్ డివిజన్ వరకే 22ఎ నిషేధిత జాబితాలో చేర్చాలి. కానీ అధికారులు ఆ సర్వే నంబరు మొత్తాన్ని అందులోని పదెకరాలనూ చేర్చేశారు. దీంతో పట్టాదారులు ఇబ్బందులు పడుతున్నారు. వెబ్‌లాండ్ సమాచారం ప్రకారం వక్ఫ్ భూముల విస్తీర్ణం 11,672 ఎకరాలు. కానీ రిజిస్ట్రేషన్ శాఖ లెక్కల ప్రకారం 86,855 ఎకరాలుగా ఉంది. అంటే ఏడు రెట్లు అధికం. వక్ఫ్ శాఖ తమ భూముల విస్తీర్ణం మొత్తం 81,000 ఎకరాలుగా పేర్కొంటోంది.

**కేంద్రీకృత డేటాబేస్ ఏర్పాటు!**

22ఎ నిషేధిత జాబితాకు సంబంధించి కేంద్రీకృత డేటాబేస్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా నిషేధిత ఆస్తుల డేటాబేస్‌ను రిజిస్ట్రేషన్ శాఖ-ఐజీఆర్?ఎస్? నిర్వహిస్తుంది. వెబ్‌లాండ్ 2.0 వివరాలను ప్రామాణికంగా పరిగణించాలని సురక్షితమైన ఏపీఐ ద్వారా దీనికి వివరాలను అందిస్తారని తెలియజేసింది. ఏ స్థాయి అధికారి కూడా వివరాలను నేరుగా నమోదు చేయకూడదని స్పష్టం చేసింది.

# చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి

-మొదటిపేజీ తరువాయి

విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని కుదుర్చుకోవడం గమనార్హం. అదే విధంగా ఏపీలో సరికొత్తగా రూ.579 కోట్లతో 2 ప్రాజెక్టులను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఇప్పటికే నూతన పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ టెండర్లను పిలిపించింది. వీటి ద్వారా 2025 జనవరి నుంచి విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. తద్వారా నెలకు 70,263 టన్నుల ఘన వ్యర్థాల్ని విద్యుత్ ఉత్పత్తికి అధికారులు వినియోగిస్తున్నారు.

ఈ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు అవసరమైన చెత్తను మున్సిపల్ శాఖ సమకూర్చనుంది. ప్రస్తుతం ప్రతిపాదించిన 6 విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు రోజుకు అవసరమైన 4,693 టన్నుల టన్నును ఉత్పత్తి కేంద్రం నుంచి 50 కిలోమీటర్లు పరిధిలో ఉన్న మున్సిపాలిటీల నుంచి సేకరించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. రోజూ సేకరించే చెత్తను అదే రోజు ప్లాంట్లలో వినియోగించడం వల్ల డంపింగ్ యార్డుల సమస్య కూడా తీరనుందని భావిస్తున్నారు.

తెలంగాణలో పొట్టుతో పరిశ్రమకు కావాల్సిన విద్యుత్: తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా ధాన్యం పొట్టుతో పరిశ్రమకు కావాల్సిన విద్యుత్ తయారు చేసేలా నల్గొండ జిల్లా హాలియాలో వజ్రతేజ రైస్‌క్లస్టర్ నిర్మించారు. 7 ఎకరాల్లో రూ.100 కోట్ల పెట్టుబడితో అతిపెద్ద పారాబాయిల్డ్ మిల్లును అందుబాటులోకి తెచ్చారు. పరిశ్రమలో ధాన్యం మర ఆడించడం ద్వారా వెలువడే పొట్టు ద్వారా విద్యుదుత్పత్తి, బూడిదను వాయురూపంలో మార్చి 'యాష్‌కలెక్షన్ ప్లాంట్‌లో నిల్వచేయడం, నీటిని వృథా కాకుండా రీసైక్లింగ్ ద్వారా 70 శాతం పునర్వినియోగించడం ఈ మిల్లు ప్రత్యేకత. రైతుల నుంచి ఎటువంటి ధాన్యాన్నైనా మద్దతు ధరకు కొనడం, బియ్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువకు అమ్మడం, పర్యావరణానికి ఎలాంటి హానిలేకుండా ఆ మిల్లు పనిచేస్తోంది.



ఈ మిల్లు ద్వారా ప్రత్యక్షంగా 600 మందికి, పరోక్షంగా మరో రెండున్నర వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు.

ప్లాంట్ నిర్వహణకు గంటకు 1.7 మెగావాట్ల విద్యుత్ అవసరం కాగా వడ్లపొట్టు ద్వారా గంటకు 1.3 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. రోజూ 31 మెగావాట్లకు తగ్గకుండా కరెంట్ ఉత్పత్తి జరుగుతోంది. టర్బైన్లలో తయారైన విద్యుత్‌ను కంట్రోల్‌ప్యానల్ ద్వారా తిరిగి ప్లాంట్ నిర్వహణకు వాడుతున్నారు. టర్బైన్లకు రూ. 12 కోట్లు ఖర్చు చేయగా ఏడాదిన్నరలో తిరిగి వస్తుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. గంటకు 32 టన్నుల ధాన్యం మర ఆడించి రోజుకు 700 టన్నుల ధాన్యాన్ని బియ్యంగా మార్చుతున్నారు. రైతుల నుంచి 26 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని సేకరించినా బాయిల్డ్‌రైస్, రా రైస్‌ను తయారు చేస్తారు. సాంకేతికతతో బియ్యం ఎక్కువ రోజులు నిల్వ ఉండటమే కాక వృథా తక్కువగా ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు.

# కిడ్నీ వ్యాధి మూలాల అన్వేషణ

**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధి మూ లాల అన్వేషణ ప్రక్రియ మొదలైంది. నిపుణుల నియామకాలు, మౌలిక సదుపాయాల కల్పన పూర్తయ్యింది. విశాఖలోని కింగ్ జార్జ్ ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలతో ప్రత్యేకంగా ల్యాబ్ ను ఏర్పాటు చేశారు. ఉద్దాన ప్రాంత వాసుల నుంచి వ్యాధుల రాకకు కారణాలపై రక్త నమూనాలను సేకరిస్తున్నారు. కిడ్నీ వ్యాధుల బారినపడే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించేలా మూత్ర నమూనాల పరీక్షలో 'బయో మార్కర్స్' విధానాన్ని ఈ సారి కొత్తగా అమలు చేస్తున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ప్రశ్నావళి ద్వారా స్థానికుల నుంచి సమాధానాలు రాబడుతున్నారు. ఇప్పటివరకు ఉద్దాన ప్రాంతంలో తీసుకున్న చర్యల గురించి పరిశోధన బృందం సభ్యులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు నివేదించారు. ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు అధికంగా ఉన్నందున వాటి మూలాలు కనుగొనేందుకు గతేడాది నవంబరులో ఇండియన్ కౌన్సెల్ అఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్-డిపార్టుమెంట్ అఫ్ హెల్త్ రీసెర్చ్ విభాగం) మూడేళ్ల కాలపరిమితితో ప్రత్యేకంగా రూ.6.2 కోట్లను గ్రాంటు రూపంలో ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ మేరకు ఐసిఎంఆర్ సానుకూలంగా స్పందించింది. సీనియర్ నెఫ్రాలజిస్ట్ ప్రొఫెసర్ తాతపూడి రవిరాజు మెంటార్‌గా ఆంధ్ర వైద్య కళాశాల నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ జి.ప్రసాద్ ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్‌గా పరిశోధన ప్రారంభమైంది. శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులతో ప్రత్యేకంగా ఏర్పడిన బృందం ఉద్దాన ప్రాంత స్థానికులను కలుసుకుంటోంది. ఇప్పటివరకు సుమారు 1,500 మంది నుంచి రక్త, మూత్ర నమూనాలను సేకరించింది. వీటిని పలాసలోని కిడ్నీ రీసెర్చ్ కేంద్రంలో తొలుత భద్రపరిచి, ఆ తర్వాత తగిన జాగ్రత్తలతో కేజీహెచ్ లో ఉన్న ల్యాబ్ కు తరలిస్తున్నారు. ఐసీఎంఆర్ ఆమోదం తెలిపిన మేరకు విశాఖ కేజీహెచ్ లో సెంట్రిఫ్యూజ్ లు, డీప్ ఫ్రీజర్లు, శాంపిల్ స్టోరేజీ సిస్టమ్స్, అనలిటికల్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఫీల్డ్ శాంపిలింగ్ కిట్లు ఈ ల్యాబ్ లు ఉన్నాయి. సుమారు రూ.80 లక్షలతో కొనుగోలుచేసిన అత్యాధునిక పరికరాలు/ యంత్రాలను బయో సేఫ్టీ ప్రమాణాలకు ల్యాబ్ లో ఏర్పాటయ్యాయి. బయో మార్కర్స్ టెస్టింగ్ ద్వారా కిడ్నీ బాధితులను ప్రాథమిక దశలోనే అతి త్వరగా గుర్తించేందుకు వీలుందని మెంటార్ డాక్టర్ రవిరాజ్, ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్



డాక్టర్ జి. ప్రసాద్ వెల్లడించారు. మూత్ర నమూనాలను 'బయో మార్కర్ విధానంలో పరీక్షించడంవల్ల రానున్న మూడు, నాలుగు సంవత్సరాల్లో కిడ్నీ వ్యాధుల బారినపడేందుకు అవకాశం ఉన్నట్లయితే సూక్ష్మ స్థాయిలో తెలిసిపోతుందని వివరించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మూకుమ్మడిగా ఇటువంటి పరీక్షలు చేయడం ఇదే తొలిసారి అని చెప్పారు. మూత్ర నమూనాల సేకరణలో బాధితుల కుటుంబ నేపథ్యం, ఇతర అంశాలను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఈ ఈ పరీక్షల ద్వారా రానున్న మూడు, నాలుగేళ్లలో కిడ్నీ సమస్య వచ్చే అవకాశం ఉందా? లేదా? వస్తే ఏ స్థాయిలో వచ్చేందుకు అవకాశాలున్నాయి? అన్న వాటిపై స్పష్టత వస్తుందని వైద్యులు వెల్లడించారు. ఈ ఫలితాల ఆధారంగా రోగులు తగిన జాగ్రత్తలతో వ్యవహరించేందుకు, వైద్యాన్ని అందించేందుకు సులువవుతుందని తెలిపారు. దీనివల్ల వ్యాధి ముదరకుండా... కిడ్నీలు చెడిపోకుండా ఉండేందుకు వీలుంది. ఆర్ఎన్ఏ సీక్వెన్సింగ్ విధానంలో జన్యుపరమైన పరీక్షలు కూడా ఈ పరిశోధనలో భాగంగా చేస్తామని తెలిపారు.

## నేను కోలుకుంటున్నా..

## మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు

తాను క్రమంగా కోలుకుంటున్నానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో శనివారం ఆయనకు శస్త్రచికిత్స జరిగింది. పవన్ కల్యాణ్ కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. సర్జరీ విజయవంతమైందని, తన ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సినీ ప్రముఖులతోపాటు యావత్ ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పలువురు నేతల ట్వీట్లకు స్పందిస్తూ.. తన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు. కల్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం ఆయన క్షేమంగా, నిలకడగా కోలుకుంటున్నారని చిరంజీవి చెప్పారు. వైద్యుల సూచన మేరకు సాధారణ కార్యకలాపాల్లోకి తిరిగి రావడానికి సుమారు వారం రోజులు పట్టవచ్చునని తెలిపారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 'మీ అందరి ప్రేమకు, ప్రార్థనలకు ధన్యవాదాలు' అని చెప్పారు. దీనికి పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. 'ధన్యవాదాలు అన్నయ్య. మీ ప్రేమ, ఆశీస్సులు, నిరంతర సంరక్షణకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ మాటలు వెచ్చదనాన్ని, రక్షణను, బలాన్ని ఇస్తాయి. మీ ఆశీస్సులతో త్వరలోనే కోలుకుని తిరిగి ప్రజాసేవకు వస్తాను' అని బదులిచ్చారు.

మరో సోదరుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మన ప్రియతమ నాయకుడు పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతమైందని, ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని, నూతన శక్తితో తిరిగి వస్తారని పేర్కొన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనమందరం ప్రార్థిద్దామని పోస్ట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దీనికి పవన్ స్పందిస్తూ.. నా ఆరోగ్యం కోసం మీరు తెలిపిన శుభాకాంక్షలకు ధన్యవాదాలు వైఎస్ జగన్ గారూ.. నేను క్రమంగా కోలుకుంటున్నా అని పేర్కొంటున్నారు. మీ ఆదరణకు కృతజ్ఞుడను అని బదులిచ్చారు.

అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నారాయణ, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పవన్ కల్యాణ్ కోలుకోవాలని తమ సందేశాల్లో పేర్కొన్నారు. సినీ పరిశ్రమ నుంచి జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, సాయి ధరమ్ తేజ్ వంటి ప్రముఖులు కూడా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అందరి ప్రేమ, ఆప్యాయతలకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు.

## దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

-మొదటిపేజీ తరువాయి

కూటమి పార్టీల మీద అబద్దాలాడుతూ రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని వివిధ మార్గాల ద్వారా వివిధ వ్యక్తుల ద్వారా చేరవేసే ప్రయత్నం చేస్తున్నారన్నారని ధ్వజమెత్తారు. తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాల్సిందేనని పిలుపునిచ్చారు. ప్రజలకు వాస్తవాలు తెలిస్తే వాళ్లే విశ్లేషించుకుంటారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. పరిపాలన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పగలిగితే ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టేలా ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారని సీఎం తెలిపారు.

గత ఎన్నికల్లో నాటి ప్రభుత్వం ఎంతగా కూటమి పార్టీలను అణగదొక్కే ప్రయత్నం చేసినా ప్రజలకు వాస్తవాలు తెలుసు కాబట్టి అద్భుతమైన విజయాన్ని అందించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. ప్రజలకు వాస్తవాలను తెలియచేయడమనేది ప్రధాన బాధ్యత అనే విషయాన్ని గుర్తించాలని చంద్రబాబు సూచించారు. టీడీపీ నిర్వహిస్తోన్న ట్రైనింగ్ క్లాసులతో పాటు, కాఫీ కబుర్లు వంటి కార్యక్రమాల ద్వారా లీడర్-కేడర్ మధ్య ఎమోషనల్ బాండింగ్ ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. శిక్షణకు వచ్చే కార్యకర్తలకు పార్టీ ధోరణి, సిద్ధాంతాలను వివరించడంతోపాటు క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తోన్న వివిధ పథకాల అమలు తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకునే వీలు కలుగుతోందని చెప్పారు.

విద్య, వైద్యం, ఉపాధి వంటి అంశాల్లో పార్టీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తోన్న వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంట్లో భాగంగా ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్మెంట్ తెస్తున్నామని వెల్లడించారు. మహానాడు నిర్వహణకు సంబంధించిన కమిటీల ఏర్పాటుపైనా కసరత్తు చేస్తున్నట్టు సీఎంకు పార్టీ నేతలు వివరించారు.

## కాంగ్రెస్ పార్టీని, వారి మిత్రపక్షాలను మహిళలు క్షమించరు

-మొదటిపేజీ తరువాయి

చేశారు. కాంగ్రెస్ పార్టీని, వారి మిత్ర పక్షాలను మహిళలు క్షమించరని రామ్మోహన్‌నాయుడు



అన్నారు. బిల్లును అడ్డుకొని మహిళలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. 2029లోగా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసేందుకు కేంద్రం ప్రయత్నించిందని సమాజంలో తమ సత్తా చాటాలని మహిళలు ఎదురు చూస్తున్నారని అన్నారు. తమ హక్కుల కోసం మహిళలు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారని 2023లోనే నారీశక్తి వందన్ అధినియం తెచ్చామని దానికి అందరూ మద్దతిచ్చారని వెల్లడించారు. మహిళా బిల్లుకు సాంకేతికంగా కొన్ని సవరణలు అవసరమై తీసుకువచ్చామని 2 రోజులపాటు అన్ని పార్టీల నేతలు మాట్లాడారని రామ్మోహన్‌నాయుడు చెప్పారు.

డీలిమిటేషన్‌ను ఎందుకు అడ్డుకుంటున్నారో విపక్షాలు స్పష్టంగా చెప్పాలని రామ్మోహన్‌నాయుడు డిమాండ్ చేశారు. గతంలో నాలుగుసార్లు డీలిమిటేషన్ చేశారని ఇవాళ కొత్తేం కాదని అన్నారు. 1971 జనాభాలెక్కల ప్రకారం 550 సభ్యులు ఉండాలని అప్పటి నేతలు చెప్పారని అన్నారు. ఇప్పుడు దేశంలో 140 కోట్లమంది ప్రజలు ఉన్నారని సీట్లు పెంచాలా వద్దా ఇవాళ కొన్ని లోక్‌సభ స్థానాల్లో 40 లక్షల మంది ప్రజలు ఉన్నారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లులో కూడా మీరు డీలిమిటేషన్ పెట్టారు కదా అని తెలిపారు. గతంలో మీరు చేసిన ప్రకారమే డీలిమిటేషన్ చేస్తున్నామని మేం ఏమీ మార్చలేదని రామ్మోహన్‌నాయుడు చెప్పారు. డీలిమిటేషన్ కమిషన్ చెప్పినట్లే సీట్లు పెరుగుతాయని ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు ఏదేదో చెబుతున్నారని సాంకేతిక విషయాలు ప్రజలు పట్టించుకోరని అనుకుంటున్నారని అన్నారు. మహిళలకు న్యాయం చేసేంత వరకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రయత్నాలు ఆపదని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మహిళల హక్కులను కాంగ్రెస్ కాల రాసిందని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసనగా విజయవాడలో మహిళా ఆక్రోశ సభ నిర్వహిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ప్రకటించారు.

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు


## - ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి



పులివెందుల అర్బన్ ఏప్రిల్ 19

పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థం, విందు కార్యక్రమాలలో పాల్గొన్న తులసి రెడ్డి.





వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 19

ఆదివారం వేంపల్లెలో నారాయణ విద్యాసంస్థల ప్రాంగణంలో నారాయణ విద్యాసంస్థల కరస్పాండెంట్ కొట్టె నారాయణరెడ్డి, అన్న కొట్టె కోటిరెడ్డి కుమార్తె పల్లవి, చక్రాయపేట మండలం గంగారపు వాండ్లపల్లి చెందిన శివారెడ్డి తో నిశ్చితార్థం ఘనంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి,ఉత్తన్న,బండారు వెంకటేశు, నామా వినయ్ తదితరులు నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, బండారు వెంకటేశు, నామా వినయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు సింగారెడ్డి మునిరెడ్డి,షబ్బీర్ , వృషభాషల దేవస్థాన చైర్మన్ రమణ, (దిల్ మాంగే) చంద్రశేఖర్ రెడ్డి, అలవలపాడు నారాయణరెడ్డి, వృషభ చలేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ డాక్టర్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గించడానికి అగ్ని భద్రత పరికరాల నిర్వహణ తిలకం.





వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 19

అగ్నిమాపక వారోత్సవాలలోభాగంగా ఆరో రోజు ఫైర్ ఆఫీసర్ బి.శివరామిరెడ్డి ఆధ్వర్యం లో అగ్నిమాపక సిబ్బంది పట్టణములో సామాజిక ఆరోగ్య కేంద్రం (వేంపల్లి గవర్నమెంట్ హాస్పిటల్) మరియు ప్రైవేట్ హాస్పిటల్ అయిన ఆర్ ఆర్ హాస్పిటల్ నందు కరపత్రాలు పంచి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా సురక్షితంగా బయటకు రావలెను, అగ్నిమాపక పరికరాలు ఎలా వాడాలో అనీ మరియు రెస్క్యూ మెథడ్స్, అత్యవసర సమయంలో, ఊపిరి సరిగ్గా లేనప్పుడు గుండె ఆగినప్పుడు సి.పి.ఆర్ ప్రయోగపూర్వకంగా చేసి సిబ్బందికి అక్కడ ఉన్న ప్రజలకు ఉపయోగపడేలా చూపించడమైనది ఈ కార్యక్రమం నందు డాక్టర్స్ మరియు ,నర్సులు కాంపౌండర్లు ,అక్కడున్న ప్రజలు మరియు అగ్నిమాపక సిబ్బంది వెంకట సుబ్బయ్య, చిన్ను, భీమాంజనేయులు, సంజీవరెడ్డి, అసిఫ్ పాల్గొన్నారు.

# జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు శాస్త్ర చికిత్స.

## - త్వరగా కోలుకోవాలని గండి ఆంజనేయ స్వామికి పూజలు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 19

ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు శుక్రవారం ఉదయం తీవ్ర అస్వస్థకు గురికగా శనివారం సాయంత్రం స్వస్థత చికిత్స జరిగింది అని డాక్టర్ హరీష్ తెలిపారు . కొద్ది నెలలుగా ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతున్న కారణంగా,వ్యక్తిగత వైద్యుల సలహాతో ఆసుపత్రికి వెళ్లారు. ఆస్పత్రి సిబ్బంది ఎం.ఆర్.ఐ పరీక్షల అనంతరం శస్త్ర చికిత్స చేయవలసి ఉంటుందని నిర్ణయించింది. అనంతరం శస్త్ర చికిత్స చేశారు. వారం నుంచి పది రోజులపాటు విశ్రాంతి అవసరమని తెలిపారు అన్నారు.విశ్రాంతి అనంతరం అధికారిక కార్యక్రమంలో నేరుగా పాల్గొనవచ్చునని డాక్టర్లు తెలిపారు. దీర్ఘకాలం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని డాక్టర్లు తెలియజేశార న్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్.హరీష్, మన ఉప ముఖ్యమంత్రి త్వరగా కోలుకోవాలని శ్రీ గండి వీరాంజనేయస్వామి దేవస్థానానికి వెళ్లి పూజలు జరిపించామని అన్నారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు సుధీర్ రెడ్డి, దేవ,శ్యామ్,ఇడుపులపాయ జయచంద్ర, థామస్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లి తండ్రులు సహకరించాలి

## - బడి మనది బాధ్యత మనది





కదిలించే వార్త :- రణస్థలంఏప్రిల్- 19,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని మండల విద్యాశాఖాధికారులు శ్రీ అజ్జాడ త్రినాధరావు, శ్రీమతి బోనెల లావణ్య కోరారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో హాజార్ పెంచేందుకు మండల విద్యాశాఖ అధికారులు శ్రీ త్రినాదరావు, శ్రీమతి బి లావణ్యా, సి ఆర్ ఎం టి యుర్జాన శ్రీనివాసరావు వారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎస్ సరళ, తోటి ఉపాధ్యాయులు, శ్రీమతి స్వాతి, శ్రీమతి లక్ష్మణ్, శ్రీ మల్లికార్జునరావు, శ్రీమతి ఇందుమతి, శ్రీమతి హేమలత, శ్రీమతి జ్ఞానేశ్వరి మరియు విద్యార్థుల తల్లి తండ్రులు పాఠశాల విద్యార్థులు అంతా కలిసి పాఠశాల రోల్ పెంచేందుకు గ్రామంలో ర్యాలీ నిర్వహించి మీ పిల్లలను ప్రభుత్వ బడికి పంపించాలని మనవి చేశారు.ప్రభుత్వ బడులలో చదువుతున్న విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లితండ్రులు కూడా ఆలోచన చేయాలని వారు కోరారు. గ్రామాలలో ప్రతీ ప్రభుత్వ బడి మనదని ఆ బడిని కాపాడుకోవలసిన బాధ్యత మనదని అందుకు అందరూ చైతన్యం కావాలని సి ఆర్ ఎం టి యుర్జాన శ్రీనివాసరావు కోరారు. పాఠశాలలో హాజార్ నమోదుకి. నిలకడ కు ఉపాధ్యాయులతో పాటు గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు, విద్యావంతులు అందరూ కలసి ప్రభుత్వ బడిని కాపాడు కోవలసిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన అన్నారు. ముందుగా గ్రామంలో బారి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థి హాజరు శాతం పెంచేందుకు అదేవిధంగా పాఠశాలకు వచ్చిన విద్యార్థుల హాజరు నిలకడగా అందరూ కలసి కృషి చేయాలని వారు కోరారు.

# కాంగ్రెస్ పార్టీ- మహిళలు పర్యాయపదాలు.

## - కాంగ్రెస్ పార్టీపై చంద్రబాబు వ్యాఖ్యలు గర్హనీయం.

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 19 కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేసే పార్టీ అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించడం గర్హనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. తులసి రెడ్డి ఆదివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ తోనే ప్రారంభమైన విషయాన్ని చంద్రబాబు నాయుడు మరిచిపోయినట్లు ఉందని ఎద్దేవా చేశారు. బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్లు ఉన్నాయి చంద్రబాబు వ్యాఖ్యలు. కాంగ్రెస్-- మహిళలు పర్యాయపదాలు. ఈ చర్యవల్ల దేశవ్యాప్తంగా కొన్ని లక్షల మంది మహిళలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లుగా, కార్పొరేటర్లుగా, మునిసిపల్ చైర్మన్లుగా, మున్సిపల్ కౌన్సిలర్లుగా, జిల్లా పరిషత్ చైర్మన్లుగా జడ్పిటిసిలుగా,మండల పరిషత్ అధ్యక్షులుగా, ఎంపీటీసీలుగా, సర్పంచులుగా,వార్డు మెంబర్లుగా ఎన్నికయ్యారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీమతి ప్రతిభా పాటిల్ రాష్ట్రపతిగా, శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా, శ్రీమతి మీరా కుమార్ లోక్సభ స్పీకర్గా ఎన్నికయ్యారు.కాంగ్రెస్ పాలనలో మహిళలు ఎంతోమంది గవర్నర్లుగా,కేంద్ర మంత్రులుగా,రాష్ట్ర మంత్రులుగా అయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరఫున సుచేతా కృపాలాని, నందిని సత్పతి,శశికళా కాకోత్కర్, అన్వర తైమూర్, షీలా దీక్షిత్ లాంటి మహిళలు ముఖ్యమంత్రులు అయ్యారు. గ్రామీణ మహిళల ఆర్థిక,సామాజిక సాధికారిత కోసం 1982 – 83 ఆర్థిక సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ డ్వాక్రా పథకాన్ని ప్రారంభించింది. డాక్రా మహిళలకు పావలా వడ్డీ పథకాన్ని,సున్నా వడ్డీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్. బాలికల కోసం బంగారు తల్లి పథకాన్ని,అమ్మల కోసం అమ్మ ఒడి పథకాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేసింది. కాంగ్రెస్ అంటేనే మహిళల పార్టీ అని తులసి రెడ్డి నొక్కి వక్కాణించారు మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, కదిరి ప్రసాద్ గౌడ్,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉ త్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై ఆసుపత్రి సిబ్బందికి అవగాహన కార్యక్రమం





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 19

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కాలేజ్ రోడ్డులో గల మారుతి హాస్పిటల్ సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై ఫైర్ స్టేషన్ సిబ్బందిచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా డాక్టర్ చక్రవాణి సహకారంతో హాస్పిటల్ సిబ్బందికిహాస్పిటల్స్ లో అగ్ని ప్రమాదాలు జరగడానికి గల కారణాలను వివరిస్తూ బ్యాటరీ, ఇన్వర్టర్, ఎయిర్ కండిషన్స్ మరియు ఐసీయూలో గల ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణం వలన అగ్ని ప్రమాదములు జరిగినప్పుడు ఆందోళన చెందకుండా ఆలోచనతో సురక్షితంగా ఎలా బయటపడాలో అవగాహన కల్పిస్తూ మరియు పనిచేస్తున్న సిబ్బందికి మంటలను నియంత్రించే పరికరాలను ఎలా వినియోగించాలో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రపాణి మరియు వారి సిబ్బంది, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి సునీల్ కుమార్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# లేని బిల్లును ఉందని ప్రచారం చేస్తున్న మోడీ ప్రభుత్వం

## - అస్తిత్వం, వెన్నెముక లేని తెలుగు నేల పార్టీలు

## - డీ లిమిటేషన్ బిల్లును మహిళా బిల్లు అని మోసగించడం బిజెపికే సాధ్యం

## - ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి




పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 19

మహిళ రిజర్వేషన్ బిల్లు 2023లోనే ఆమోదం పొందిందని, లేని బిల్లును ఇవాళ ఉందని ప్రచారం చేస్తున్న మోడీ సర్కార్ విధానాన్ని తప్పుపట్టాల్సిన టిడిపి, వైసిపి, జనసేన లు బిజెపికి, మోడీకి కట్టు బానిసలుగా మిగిలిపోవడం సిగ్గుచేటని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు.ఆదివారం పులివెందులలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ఆడిందే ఆటగా, పాడిందే పాటగా పరిపాలన సాగుతా ఉందని, మోడీ గుర్రాన్ని గాడిదా అన్న! గాడిదను గుర్రం అన్న!!దాన్ని తప్పుపట్టే ధైర్యం చంద్రబాబు,జగన్, పవన్ కళ్యాణ్ కు ఏ మాత్రం లేదని తప్పును తప్పు అని చెప్పలేని స్థితిలో మన పాలకులు ఉన్నారని, మోడీ భజన చేయడం తప్ప వీరికి మరేమీ పట్టడం లేదని, అయన విమర్శించారు. అబద్దాలను, అసత్యాలను ప్రచారం చేయడం మానుకోవాలని, పోరుగు రాష్ట్రాలలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిజెపి గెలుపు కోసం ఇలాంటి అబద్ధపు ప్రచారాలను తెరమీదికి తీసుకొచ్చారని, కూటమి నాయకులు, ప్రతిపక్ష నాయకులు, వారి వారి ప్రయోజనాల కోసం మోడీ భజన చేయవచ్చేమో కానీ! విజ్ఞానవంతులైన ప్రజలు ఏమాత్రం ఉపేక్షించరని, లేనివి ఉన్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నా వారికి ఎలాంటి తీర్పు ఇవ్వాలనో ప్రజలు నిర్ణయిస్తారని, అధికారం శాశ్వతం కాదని, నిజాలను నిర్భయంగా మాట్లాడినప్పుడే అలాంటి నాయకులను ప్రజలు ఆదరిస్తారని, ఊసరవేల్లిలా రంగులు మార్చుకుంటూ పోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో రమేశ్ రెడ్డి,సికిందర్,తదితరులు పాల్గొన్నారు.

# స్నేహిత అమృత హస్తం సేవాసమితికి సత్కారం



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 19

అనంతపురం లో ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ నేత్ర సేకరణ కేంద్రం వారి ప్రథమ వార్షికోత్సవం ఏర్పాటు చేసిన స్వచ్చంద సేవా సంస్థ లకు ఆత్మీయ అభినందన సమావేశం లో పులివెందులకు చెందిన స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్వహిస్తున్న సామాజిక సేవలకు గుర్తింపుగా అనంతపురం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సత్కారం జరిగింది. జిల్లా చైర్ పర్సన్ శ్రీమతి కాపు భారతి చేతుల మీదుగా జ్ఞాపిక అందజేశారు.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృంద సభ్యుడు రామాంజనేయులు జ్ఞాపికను స్వీకరించారు. సేవాసమితి చేపడుతున్న విద్యా, వైద్య, పర్యావరణ మరియు సామాజిక సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

# రిచ్ కిడ్ సినిమా ట్రైలర్ లాంచింగ్ చేసిన ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 19

పులివెందుల పట్టణానికి చెందిన మంజునాథ క్రియేషన్స్ మా ఊరి సినిమా ,రిచ్ కిడ్ ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రుచికి సినిమా ట్రైలర్ను అనంతపురంలో డైరెక్టర్ షఫీ, అభిమానుల మధ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి మాట్లాడుతూ మా ఊరు సినిమాను ఏ విధంగా ఆదరించారు అదేవిధంగా ఈనెల 23వ తేదీన విడుదల కాబోతున్న రిచుకుడి సినిమాను అదేవిధంగా ఆదరించాలని ఆయన అభిమానులను కోరారు. ఈ సినిమాను రాయలసీమ యాషభాషలతో తీయడం జరిగిందన్నారు. మీ అందరి ఆదరాభిమానాలు ఉంటే ఇంకా కొన్ని సినిమాలు తీసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ లో ఉన్నవారు ఈ సినిమాలో నటించడం జరిగిందన్నారు. ఈ సినిమాలో పులివెందుల హరి, చంద్రమోహన్ రెడ్డి, మురళి, పఠాన్, రాఘవేంద్రారెడ్డి, భాష, తదితరులు నటించడం జరిగిందన్నారు.

# తిరుపతి జిల్లా పోలీస్ శాఖ.

**- శక్తి టీం ద్వారా హాస్టల్స్, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు.**

**- ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, సైబర్ ,ఆన్‌లైన్ మోసాలపై అవగాహన.**

**- సోషల్ మీడియా, ఫ్రాడ్ కాల్స్, అనుమానాస్పద లింక్స్‌పై జాగ్రత్తలు పిల్లల భద్రత, పోక్సో, బాల్య వివాహాలు, ట్రాఫికింగ్‌పై అవగాహన**

**- డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, డిజిటల్ అరెస్ట్ పై హెచ్చరికలు.**



తిరుపతి రూరల్ కదిలించే వార్త 19 ఏప్రిల్ తిరుపతి నగరంలో పోలీసు వారు శక్తి యాప్ అవగాహన నగరంలో రైల్వే స్టేషన్తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ సి.ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీమతి శ్రీలత ఆధ్వర్యంలో శక్తి టీం పోలీసులు నగరంలోని హాస్టల్స్, గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, బాలికలు మరియు విద్యార్థినుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాలు, లోన్ యాప్ ఙ జాబ్ ఫ్రాడ్స్, ఫ్రాడ్ కాల్స్, సోషల్ మీడియా దుర్వినియోగం, అనుమానాస్పద లింక్స్, వీడియో కాల్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై అవగాహన కల్పించారు. అలాగే పిల్లలపై నేరాలు, పోక్సో కేసులు, బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణా, డ్రగ్స్ ప్రభావం వంటి అంశాలపై వివరించారు. అదనంగా వ్యక్తిత్వ వికాసం, మంచి అలవాట్లు, నైతిక విలువలు, ట్రాఫిక్ నియమాలు, సెల్ ఫోన్ ఙ సోషల్ మీడియా వినియోగంపై జాగ్రత్తలు సూచించారు. అత్యవసర సమయంలో ఉపయోగపడే టోల్ ఫ్రీ నంబర్లు 112, 1972, 1930, 8099999977 మరియు శక్తి యాప్ వినియోగంపై ప్రజలకు తెలియజేశారు ప్రజలు అప్రమత్తంగా ఉండి, నేరాలను నివారించడంలో పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు.

## టి.టి.డి మహతి ఆడిటోరియం వేదికగా తిరుపతి సిటీ ఛాంబర్ ఎమ్మెల్సీ సుబ్రమణ్యం





తిరుపతి కదిలించే వార్త 19 ఏప్రిల్

తిరుపతి మహతి ఆడిటోరియంలోతిరుపతి సిటీ ఛాంబర్ 29వ వార్షికోత్సవం మరియు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. 1997లో ఒక చిన్న సంస్థగా ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈ తిరుపతి సిటీ ఛాంబర్, నేడు తన 1250వ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకుని ఒక అరుదైన మైలురాయిని చేరుకోవడం విశేషం. ఎటువంటి ప్రభుత్వ లేదా బాహ్య ఆర్థిక సహాయం లేకుండా, కేవలం సభ్యుల అంకితభావంతో మూడున్నర లక్షల మందికి పైగా లబ్ధి చేకూర్చిన ఈ సంస్థ ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకమని సభలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. ముఖ్యంగా వ్యవస్థాపక అధ్యక్షులు అయూబ్ ఖాన్ మరియు వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ వై. షణ్ముగం యాదవ్ ల నాయకత్వాన్ని ప్రముఖులు అభినందిస్తూ, భారత రాష్ట్రపతి నుండి పారిశుధ్య కార్మికుల వరకు ప్రతి ఒక్కరినీ ఒకే వేదికపై గౌరవించే ఉన్నతమైన సంస్కృతిని వీరు నెలకొల్పారని ప్రశంసించారు. అయూబ్ ఖాన్ నిరంతర శ్రమ, షణ్ముగం యాదవ్ గారి దూరదృష్టి వల్లే 29 ఏళ్ల పాటు సేవా కార్యక్రమాలు అవ్యహతంగా సాగాయని వారు పేర్కొన్నారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ సి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సమాజంలో నిజమైన సేవకులను గుర్తించి సత్కరించడం ద్వారా ఈ ఉగాది పండుగకు సిటీ ఛాంబర్ నిండుదనాన్ని తీసుకువచ్చిందని పేర్కొనగా, మాజీ ఎమ్మెల్యేలు శ్రీ ఎ. మోహన్ మరియు శ్రీ గాంధీ ఈ సంస్థ తిరుపతి నగరానికే గర్వకారణమని కొనియాడారు. మాజీ టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ కూడా ఛాంబర్ సభ్యుల సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ దళవాయి చలపతి రావుతో పాటు, 70 ఎకరాల అరణ్యాన్ని సృష్టించిన పర్యావరణ పరిరక్షకుడు దుసర్ల సత్య నారాయణ, తోలుబొమ్మలాటలో జాతీయ అవార్డు గ్రహీత ఎస్. చిదంబరరావులను సభ ఘనంగా సత్కరించింది. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను డాక్టర్ పి. రవిరాజు, కె.ఎస్. నంజుండప్ప, మరియు శ్రీ కె. గిరిధర కుమార్ అందుకున్నారు. అలాగే 2026 ఏడాదికి గాను ఉగాది పురస్కార గ్రహీతలుగా జి. భూమినాథన్, డాక్టర్ చందన స్రవంతి పారి, శ్రీమతి రజిని, వి. రమేష్ బాబు, ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ ప్రొఫెసర్ స్టాన్లీ, డాక్టర్ పి.ఎస్. కరుణానిధి, డాక్టర్ సి. స్వరాజ్య లక్ష్మి, మరియు డైరెక్టర్లు డాక్టర్ పి. గోపాల్, డాక్టర్ అలీషా పర్వీన్ తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించగా, దిక్కి డ్యాన్స్ అకాడమీ వారి సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా అలరించాయి.

# సుబ్బ నరసయ్య సేవలు మరువలేనివి

**- పి ఆర్ టి యు రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్**



కడప ఏప్రిల్ 19 కదిలించే వార్త

కడప మండల పి ఆర్ టి యు సీనియర్ నాయకులు పి. సుబ్బనరసయ్య ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, రామాంజనేయపురం ముందస్తు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ కడప జిల్లా పిటిఆర్టియు వెంకట శివారెడ్డి అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధి గా పి ఆర్ టి యు రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్ ల్ హాజరై మాట్లాడుతూ సుబ్బనరసయ్య విశిష్ట సేవలను గుర్చి తెలియ జేస్తూ మూడు దశాబ్దాలు పైగా ఎంతో మంది విద్యార్థులను బావి భారత పౌరులుగా ఉన్నత మైన విలువలతో తయారు చేసినవారు ఎంతో మంది మంచి స్థానాలలో ఉన్న వారు ఉండడం గర్వకారణం. దాదాపు రెండు దశాబ్దాలుగా తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పి ఆర్ టి యు సంఘ కార్యకర్త గా క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, వివాదా రహితుడి గా పేరు గాంచిన విధానాన్ని సంఘ పక్షాన ఏదయినా కార్యక్రమం ఉందని తెలియజేసిన మరుక్షణమే సమయపాలన తో హాజరు కాబడే నిబద్దత కలిగిన నాయకుడిగా సంఘ చరిత్ర లో నిలుస్తారని తెలియజేసారు. ఈ సన్మాన కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది, బంధువులు, శ్రేయోభిలాషులు, పి ఆర్ టి యు నాయకులు ఎన్. లక్ష్మీకాంత్, కె. శ్రీనివాసులు, కె. పుల్లయ్య యాదవ్, వి. శ్రీనివాసులు, ఎం. వెంకట సుబ్బయ్య, ఎన్ . చంద్రశేఖర్ రెడ్డి, కె . ప్రభాకర్, బాల గురివి రెడ్డి, పి . సుబ్బారెడ్డి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్ బిల్లును మహిళా బిల్లుతో కలిపి ప్రవేశపెట్టడం బిజెపి కుట్రలో భాగమే- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ

**- తమ స్వార్థ రాజకీయాల కోసం, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసమే ఈ డీలిమిటేషన్ బిల్లు- జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ విమర్శ**



కడప ఏప్రిల్ 19 కదిలించే వార్త

2023 లో అన్ని పక్షాలతో ఆమోదం పొందిన మహిళా బిల్లును అమలు చేయకుండా ఇప్పుడు డీలిమిటేషన్ బిల్లును మహిళా బిల్లుతోపాటు మోడీ ప్రభుత్వం తమ అధికారాన్ని సుస్థిరం రాజకీయ ప్రయోజనం పొందే కుట్రలో భాగమేనని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం స్థానిక బద్వేల్ పట్టణం భగత్ సింగ్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ అమిత్ షాలు భారతదేశ ప్రజాస్వామ్యానికి దేశ సమగ్రతను దెబ్బతీసే విధంగా ఈ బిల్లును తీసుకొచ్చారని 2011 జనాభా లెక్కల ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలలో దాదాపు 78 శాతం సీట్లు పెరుగుతాయని కుటుంబ నియంత్రణ పూర్తిగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలలో సీట్లు పెరిగే అవకాశం లేదని ఇది కేవలం బిజెపి గెలిచే అలాగే ఈనెల 22వ తేదీన బుధవారం లిబరేషన్ పార్టీ 57వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని బద్వేల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో లిబరేషన్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కె జకరయ్య, బి అనిల్ ఏరియా కమిటీ సభ్యులు రామరాజు, కే. బాబు, జయరామరాజు, విజయరావు, చంద్రపాల్, నారాయణ, పట్టణ కమిటీ సభ్యులు రంతూ బాషా, గురప్ప, దైవధీనం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి సిటీ ఛాంబర్ వారు వ్యవస్థాపకులు మరియు బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కుప్పాల గిరిధర్ కుమార్ సత్కరించారు



తిరుపతి రూరల్ కదిలించే వార్త 19 ఏప్రిల్ తిరుపతిలోచేసిన సామాజిక సేవకి ఈరోజు మహతి ఆడిటోరియంలో జీవిత సాఫల్య పురస్కారం ఇచ్చి సత్కరించడం జరిగినది . ఈ సందర్భంగా గిరిధర్ కుమార్ మాట్లాడుతూ నేను చేసిన సామాజిక సేవకి గుర్తుగా ఈ పురస్కారం అందుకున్నందుకు గర్వంగా వుంది. ఖ+ఖ ఫౌండేషన్ తరపున కరోనా కష్టకాలంలో పేదలకు ముఖ్యంగా ప్రైవేట్ స్కూల్ టీచర్స్ కి నిత్యావసర సరుకులు అందించడం మరియు మరెన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మీజ ఐతీ సిపాయి సుబ్రహ్మణ్యం జుఞ మీరా మోహన్,గాంధీ , పోకల అశోక్ కుమార్ , అయూబ్ ఖాన్ , స్వరాజ్య లక్ష్మి , స్టాన్లీ , కరుణానిధి , చందన స్రవంతి , రజిని తదితరులు పాల్గొన్నారు

# ఎరుకుల పోరాట సమితి జిల్లా కమిటీ నియామకం

**- రాష్ట్ర కన్వీనర్ ద్రాక్షం శ్రీనివాసులు**



కడప ఏప్రిల్ 19 కదిలించే వార్త

ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి కార్యవర్గ సమావేశము యర్రముక్కపల్లిలోని సంఘ కార్యలయం నందు ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా ఏపి రాష్ట్ర కన్వినర్ ద్రాక్షం శ్రీనివాసులు హాజరవడం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎరుకల హక్కుల సమస్యల గురించి చర్చించడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులు పెనుగొండ పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తొత్తుకు రామాంజనేయులు, నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లాఅధ్యక్షులు సౌదగిరి నాగముని, జిల్లా లీగల్ అడ్వైజర్ ద్రాక్షం రామాంజనేయులు ల ఆధ్వర్యంలో జిల్లా కమిటి లోకి జిల్లా సహాయ కార్యదర్శిగా దేవరకొండ మురళి, జిల్లా ఉపాధ్యక్షులుగా నల్లబాయి శ్రీనివాసులు, బద్వేల్ నియోజక వర్గకన్వీనర్ రాగల గురవయ్య లకు నియామక పత్రాలనుఅందచేసి నియమించడం జరిగింది. ఈ సమావేశంలోనగర అధ్యక్షులు సురసుర వెంకట సుబ్బయ్య, కమిటి సభ్యులు పూల గంగాధర్ ఎరుకల కుంబా లక్ష్మీటిబిలి గంగాదేవి ఎన్. హరి,చిట్టిపరెడ్డి వీరబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## లౌకికవాదం ముసుగులో హిందూ దేవతలను అవమానకరం చేయడం దారుణం

**- కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోవిందు గణేష్**



కడప ఏప్రిల్ 19 కదిలించే వార్త

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, లౌకికవాదం ముసుగులో హిందూ దేవీ దేవతలను లక్ష్యంగా చేసుకుని పదేపదే అవమానకర వ్యాఖ్యలు చేయడం ఇక సహించబోమని కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోవిందు గణేష్ తీవ్ర హెచ్చరిక చేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగాప్రకాష్ రాజ్ మాట్లాడడం సరే ఇది కాదని హెచ్చరించారు. ఇలాంటివారు హిందూ భావాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం వెనుక కుట్ర ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుడిపై చేసిన విషపూరిత వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని తీవ్రంగా అవమానపరిచినట్లేనని స్పష్టం చేశారు. హిందూ సంస్కృతి,సంప్రదాయాలు, విశ్వాసాలను కించపరిచే ప్రతి ప్రయత్నాన్ని తీవ్రంగా ఎదుర్కొంటామని, ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చట్టపరంగానే కాకుండా ప్రజాస్థాయిలో కూడా బలమైన ప్రతిస్పందన తప్పదని గట్టి హెచ్చరిక జారీ చేశారు. తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఇట్టెం శివరాం యాదవ్ పాల్గొన్నారు.

# మరోసారి తన దాతృత్వం చాటుకున్న మంత్రి నారా లోకేష్

- చిన్నారి పునర్వికకు కోట్ల విలువైన ఇంజక్షన్ అందించడంలో కీలకపాత్ర వహించిన నారా లోకేష్
- అనంతపురం నగరంలో నారా లోకేష్ చిత్రపటానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు ఐ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం
- కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 19 :**
రాష్ట్రంలో ఎవరికి ఆపద వచ్చిన సాయం అందించడంలో నారా లోకేష్ ముందుంటారన్నది మరోసారి రుజువైందని అనంతపురం నియోజకవర్గ ఐటీడీపీ నాయకులు పేర్కొన్నారు. చిన్నారి పునర్వికకు 16 కోట్ల విలువైన జోల్ జెంట్స్ స్మా ఇంజక్షన్ ను నిన్నటి రోజున వేశారు. ఇంజక్షను విదేశాల నుంచి తెప్పించడంలో నారా లోకేష్ ముఖ్యపాత్ర వహించారు. ఈ సందర్భంగా చిన్నారి పునర్వికకు పునర్జన్మ అందించినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఐ టి డి పి కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# 76 ఏళ్ల దార్శనికుడి పుట్టినరోజున.. రూ.76 కోట్లతో అభివృద్ధి పనులు

**వినూత్నంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలకు సన్నాహాలు**

**ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నేడు రూ.76 కోట్లతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**

**వాడవాడలా చంద్రన్న జన్మ దినోత్సవ వేడుకలకు శ్రీకారం**



**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 19 :**
ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదినోత్సవ వేడుకలను వినూత్నంగా నిర్వహించేలా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్రీకారం చుట్టారు. 76వ జన్మదినోత్సవం సందర్భంగా నగరంలో 76 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టే విధంగా ప్రణాళిక చేశారు. ముందుగా అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు ఉంటాయి. అక్కడ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహిస్తారు. అనంతరం జేఎన్టీయూ రోడ్డులోని శారద నగర్ కళారామం పార్క్ వద్ద రూ.10.13 కోట్ల విలువ గల పనుల 6 పైలాన్ లను ఆవిష్కరించనున్నారు. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఆధ్వర్యంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ాడీవీ (ఖ) 2.0 పథకం కింద రూ.13.73 కోట్ల నిధులతో చేపట్టిన పనులను ప్రారంభించనున్నారు. ఉదయం 10.30 గంటలకు రూ.3.1 కోట్ల నిధులతో నిర్మించిన టిడ్కో సబ్ స్టేషన్, 20 లక్షల నిధులతో నిర్మించిన ఐ-3 ఆఫీస్ బిల్డింగ్, రూ.20.20 కోట్ల నిధులతో పీఎం సూర్యఘర్ క్రింద 1786 ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు సోలార్ యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. నారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ కాలనికి 24 గంటలు విద్యుత్ అందే విధంగా రూ.70 లక్షల ఖర్చుతో 3ఫేస్ సప్లై సదుపాయం పనుల్ని ప్రారంభించనున్నారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు రూ.4.79 కోట్ల పీఎం.జే.ఎస్.వై నిధులతో నిర్మించిన నారాయణపురం బ్రిడ్జ్ ని ప్రారంభించనున్నారు. మొత్తం ఒకేరోజు 76 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు జరుగుతాయని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. చంద్రబాబు అంటే అభివృద్ధి అంటే చంద్రబాబు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అందుకే ఇలా వినూత్నంగా ఆయన జన్మదిన వేడుకలను జరుపుతున్నట్లు వివరించారు. మరోవైపు అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీలు 50 డివిజన్లలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు జరపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తుంటే కూడా పోలీసులు పట్టించుకోరా..?

- అసలు డిఎస్పి ఎవరికి వత్తాసు పలుకుతున్నారు..?
- వైసీపీ నాయకులకు కొమ్ముకాస్తున్న డీఎస్పీ
- అనంతపురం అర్బన్ టిడిపి నాయకుల ఆగ్రహం
- 24 ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోలేదంటూ ఆందోళన
- అధికార పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలుగా మౌనంగా ఉన్నామన్న నాయకులు





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 19 :**
ఒక ఎమ్మెల్యే పై గత కొన్ని నెలలుగా సోషల్ మీడియాతో పాటు పలు వేదికల మీద దుష్ప్రచారం చేస్తుంటే డిఎస్పితో పాటు పోలీసులు నిమ్మకి నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని... అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి రోజు ఒక వ్యక్తి తనను ఎమ్మెల్యే బెదిరించారంటూ... సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియో పట్ల వారు తీవ్ర స్థాయిలో స్పందించారు. ఎమ్మెల్యే పై జరుగుతున్న దుష్ప్రచారం మీద అర్బన్ తెలుగుదేశం పార్టీ నాయకులు డిఎస్పి కార్యాలయం వద్ద ఆందోళనకు చేపట్టారు. డిఎస్పి కార్యాలయానికి వచ్చిన అర్బన్ టిడిపి నాయకులు గత కొన్ని నెలలుగా ఎమ్మెల్యే పై ఇచ్చిన ఫిర్యాదుల గురించి ప్రస్తావించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 4 పోలీస్ స్టేషన్లు, డిఎస్పితో సహా ఇప్పటివరకు 22 సార్లు ఫిర్యాదు చేశామన్నారు. వీటిపై వీటిలో ఏ ఒక్క దానిపై కూడా పోలీసులు సరిగా స్పందించలేదన్నారు. మీరే స్పందించి ఉంటే పరిస్థితి ఇక్కడ దాకా వచ్చేది కాదని.. ఇవి పదేపదే కొనసాగేవి కావని... టిడిపి నాయకులు అన్నారు. తాము కూడా వారి తరహాలోనే సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయవచ్చని కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి తమను వారించారని చెప్పారు. ఇది ఒక అధికార పార్టీలో ఉన్నాం కాబట్టి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని టిడిపి నాయకులు అన్నారు. ఇలా దుష్ప్రచారం చేసే వైసీపీ నాయకులతోపాటు ఇతరులపై డీఎస్పీ ఎందుకు ప్రేమ కనబరుస్తున్నారో తమకు అర్థం కావడం లేదని అన్నారు. ఒక ఎమ్మెల్యేపై ఇలా సోషల్ మీడియా వేదికగా దాడి చేస్తుంటే స్పందన లేకపోతే ఇక సామాన్యులకు ఏం రక్షణ కల్పిస్తారని వారు నిలదీశారు. ఇప్పటికైనా తాము ఇచ్చిన ఫిర్యాదులపై స్పందించాలని... ఈ పోస్టులు పెడుతున్న వారితోపాటు దుష్ప్రచారం చేస్తున్న వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. లేని పక్షంలో తాము కూడా మరో విధంగా వ్యవహరించాల్సి ఉంటుందని టిడిపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, బెస్త పవన్ కుమార్, పరమేశ్వర్, బొమ్మినేని శివ, క్లస్టర్ ఇంచార్జ్ లు సరిపూటి రమణ, డిష్ నాగరాజు, సాకే లక్ష్మీనరసింహ, రాజా రావు, కాయగూరల శ్రీధర్, వన్నూరప్ప, దళవాయి వెంకటనారాయణ, పొట్లూరి కేశవ నాయుడు, గోపాల్ గౌడ్, కృష్ణం రఘు, చేపల హరి, యూనిట్ ఇంచార్జ్ లు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# స్టాఫ్ నర్స్ అలైడ్ పారామెడికల్ కాంట్రాక్ట్ జేపీసీ అనంతపురం జిల్లా నూతన కమిటీ చైర్మన్గా దిన్నె శరత్ బాబు





**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, ఏప్రిల్ 19 :** అనంతపురం జిల్లా ఏపీ ఎన్జీ జీవో హోం నందు నూతన కాంట్రాక్ట్ జేఏసీ కి ముఖ్య అతిథులుగా ఏపీ ఎన్జీ జీవో జిల్లా అధ్యక్షులు శ్రీ జక్కల మాధవ మరియు ఏపీ ఎన్జీ జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ మహిళా అధ్యక్షురాలు జమీల బేగం కుందుర్పి తాలూకా కోశాధికారి మధు బాబు మరియు స్టేట్ కాంట్రాక్ట్ కొ కన్వీనర్ నరేంద్ర అధ్యక్షతన నూతన కార్యవర్గం ఎన్నిక కావడం జరిగింది అందులో స్టాఫ్ నర్స్ అలైడ్ పారామెడికల్ జేఏసీ చైర్మన్ డి.శరత్ బాబు వైస్ చైర్మన్ రాజగోపాల్, ఉపేంద్ర, మాధవి, వన్నూర్ వలి. పవన్ కుమార్ మరియు కన్వీనర్ గా టి వెంకటనారాయణ కో కన్వీనర్ గా బాలగోబన్న శివప్రసాద్ అరుణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రశాంతి వంశీ హేమలత గార్లు ఎన్నిక కాబడినారు సభను ఉద్దేశించి ఏపీ ఎన్జీ జిఓ జక్కల మాధవ మాట్లాడుతూ కాంటాక్ట్ ఉద్యోగస్తులందరూ రెగ్యులర్ వారితో పాటుగా సమానంగా పనిచేస్తున్నారని వారికి రావాల్సినటువంటి సమాన పనికి సమాన వేతనం (100%) గ్రాస్, పెయిడ్ లీవ్స్, హెల్త్ కార్డ్స్, ట్రాన్స్ఫర్స్, విధి నిర్వహణలో మరణించిన సభ్యునికి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఇలాంటి న్యాయ పరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని తక్షణమే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు అందరికీ న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అలాగే నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజీలోని కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# జర్నలిస్టులకు 21 తేదీ న రెండో విడత ఉచిత కంటి అద్దాలు

- పంపిణీ మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి నందు
- అనంతలో మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి నందు కార్యక్రమం
- శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం
- జిల్లా లోని 200 మంది వర్కింగ్ జర్నలిస్టులకుకంటి పరీక్షలు
- మచ్చా రామలింగారెడ్డి
- రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 19 : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ గారి సౌజన్యము సహకారంతో జర్నలిస్టులకు రెండో విడత ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం ఈ నెల 21వ తారీకున ఉదయం 10 గంటలకుఅనంతపురం నగరంలోని మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి నందు పంపిణీ చేయడం జరుగుతుందని వర్కింగ్ జర్నలిస్టులకు కంటి పరీక్షలు చేయించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు రెండో విడత జర్నలిస్టులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం విద్యుత్ నగర్ నందు గల మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ క్లినిక్ నందు పంపిణీ చేయడం జరుగుతుందని మొదటి విడత తీసుకొని జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వచ్చి కంటి అద్దాలు తీసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి కోరారుడాక్టర్ మదన్ సూపర్ స్పెషాలిటీలో ఆసుపత్రి నందు డాక్టర్ మదన్మోహన్ రెడ్డి దగ్గర చూపించుకున్న జర్నలిస్టులకుఉచిత కంటి పరీక్షలు చేయించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు జర్నలిస్టులకు ఉచితంగా అద్దాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎవరైతే పరీక్షలు చేయించుకుని అక్కడ అద్దాలు రాసినారో వారికి ఇవ్వడం జరుగుతుందని అద్దాలు రాసిన ప్రతి జర్నలిస్టు వారి కుటుంబ సభ్యులు నేరుగా వచ్చి అద్దాలు తీసుకోవాలని వచ్చిన వారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుందని మచ్చ రామలింగారెడ్డి అన్నారు ఉచిత కంటి పరీక్షలు జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఆరోజు వచ్చి అద్దాలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామని పరీక్షలో చేయించుకున్న వారికి మాత్రమే అద్దాలు ఇస్తామని జర్నలిస్టులు అందరూ గమనించగలరని జిల్లా వ్యాప్తంగా 200 మందికి పైగా జర్నలిస్టులు కుటుంబ సభ్యులు పిల్లలుపరీక్షలు చేయించుకున్నారని మచ్చ రామలింగారెడ్డి తెలిపారు జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ వచ్చి ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని మరి కొంతమందికి ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని మచ్చ రామలింగారెడ్డి వివరించారు

**ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ**

# 'అనంత' కు కృతజ్ఞతలు తెలియజేసిన సంగిరెడ్డి అమర్నాథ్ రెడ్డి..



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 19;
వైయస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నూతనంగా నియమితులైన సంగిరెడ్డి అమర్నాథ్ రెడ్డి పెద్ద ఎత్తున యువత తో కలిసి అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. గత వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి యువతకు పెద్ద పీట వేశారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చి పెద్దఎత్తున ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గుర్తు చేశారు. అంతేకాకుండా అమ్మఒడి, విద్యాదివేన, వసతి దీవెన, విద్యా కానుక అంటూ అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడమే కాకుండా నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాల రూపు



మార్చడమే కాకుండా కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను అందించిన గొప్ప నాయకులు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా రెడ్ బుక్ అంటూ అక్రమ కేసులతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. సమిష్టి కృషి తో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, వైయస్సార్ సీపీ బీసీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, బూత్ కమిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి గోగుల రాధాకృష్ణ, బూత్ కమిటీ విభాగం జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఎద్దుల అమర్నాథ్ రెడ్డి, మైనార్టీ విభాగం నగర ఉపాధ్యక్షుడు ఆసీఫ్, యువజన విభాగం నగర ఉపాధ్యక్షుడు వినిత్, సీ పవన్ కుమార్, భాషా, విక్రమ్, సాగర్, కార్తీక్, ఇద్రిస్, దాదు, శవలీ, పూల సురేష్, వర్ధన్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.


# లాసెట్ అభ్యర్థులకు మార్గదర్శకం -- కడపలో మోడల్ పరీక్ష ఘన విజయం

- న్యాయవిద్యార్థుల్లో ఉత్సాహం వెల్లివిరిసిన పరీక్షా వాతావరణం
- కడపలో లాసెట్ మోడల్ పరీక్ష ఘన విజయగాథ















**కడప, కదిలించే వార్త ఏప్రిల్ 19:**- న్యాయవిద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేలా కడప నగరంలోని బసవ రామ తారకం లా కాలేజీలో ఆదివారం నిర్వహించిన లాసెట్ ప్రవేశ మోడల్ పరీక్ష అత్యంత విజయవంతంగా ముగిసింది. రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి షైక్ మొహమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఈ పరీక్షను క్రమశిక్షణతో, సమర్థవంతంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమానికి ఎస్‌బీఆర్‌టీఎం లా కాలేజ్ ప్రిన్సిపాల్ జహీరుద్దీన్, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. రాఘవ రెడ్డి, ప్రముఖ న్యాయవాది కె. రామకొండయ్య, మంసూర్ లా అకాడమీ స్థాపకుడు మంసూర్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమానికి మరింత ప్రతిష్టను తీసుకొచ్చారు. అతిథులు ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించి పరీక్షను ప్రారంభించగా, విద్యార్థుల్లో ఉత్సాహం మరియు పోటీ భావం స్పష్టంగా కనిపించింది.ఈ మోడల్ పరీక్షలో విశేష సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పరీక్ష నిర్వహణలో నిర్వాహకులు చూపిన కట్టుదిట్టమైన ఏర్పాట్లు, ప్రశాంత వాతావరణం విద్యార్థులకు మరింత ఆత్మవిశ్వాసాన్ని కలిగించాయి. నిజమైన ప్రవేశ పరీక్ష వాతావరణాన్ని అనుభవించేలా చేసిన ఈ ప్రయత్నం విద్యార్థుల నుండి ప్రశంసలు అందుకుంది.ఈ పరీక్ష ద్వారా విద్యార్థులకు లాసెట్ విధానం, ప్రశ్నల స్వభావం, సమయ నిర్వహణపై స్పష్టమైన అవగాహన పెరిగిందని అతిథులు అభిప్రాయ పడ్డారు. ఇది వారి భవిష్యత్తు లక్ష్యాలకు బలమైన పునాది వేస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తూ, పాల్గొన్న ప్రతి విద్యార్థికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి మార్గదర్శక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ, న్యాయవిద్యార్థుల అభివృద్ధికి కృషి కొనసాగిస్తామని తెలిపారు.

# జవీ చంద్రబాబు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

## -- అన్నదానం నిర్వహించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న










**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 19:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందస్తుగా జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవాలని నిర్ణయించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వడ్డే సిమెంట్ పోలన్న మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. రాష్ట్ర విభజన తర్వాత అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమించిన నాయకుడు చంద్రబాబునాయుడు అని కొనియాడారు.అదేవిధంగా 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిలో తిరిగి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. రాష్ట్రాన్ని నవ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా చంద్రబాబు కృషి కొనసాగుతోందని చెప్పారు. అలాగే అమరావతిని శాశ్వత రాజధానిగా చేసిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కిందని, అదేవిధంగా రాయలసీమకు హంద్రీ నీవా ద్వారా 53 టీఎంసీలు 53 టీఎంసీలు తెచ్చి అనంతపురం జిల్లాలలో చెరువుల ద్వారా రైతులకు నీళ్లు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కింది, సాగు మరి తాగు నీటి ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడిగా పోలవరం పరుగులు పెడుతుందని, సీఎం రిలీఫ్ ఫండ్స్ ద్వారా బడుగు బలహీనవర్గాలకు, రెండు సంవత్సరాల లోనే రాష్ట్రవ్యాప్తంగా 500 కోట్లు ప్రజలకు ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వం దే అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను, రాష్ట్ర అభివృద్ధిని సమానంగా చంద్రబాబు నాయుడు చేస్తున్నారన్నారు.ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ కడియాల కొండన్న, టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశులు, శ్రీ వెంకటరమణ బోర్వెల్స్ అధ్యక్షుడు కదిరప్ప,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు నాయుడి తోనే సాధ్యం..ఎమ్మెల్యే అమిలినేని

- చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని పది రోజుల పాటు పూజలు, అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు చేయడం గొప్ప విషయం
- కాలువ శ్రీనివాసులు చొరవతో బీటీపీ మంజూరైంది













**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 19 :**

రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి వైపు దూసుకుపోతోంది అంటే అందుకు ముఖ్య కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యదక్షత, ప్రజలను ఆదుకునే వ్యక్తని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు రాయదుర్గం నియోజకవర్గం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన జన్మదిన వేడుకలను గత పది రోజులుగా ప్రగతి పథం పేరుతో నిర్వహిస్తూ ఉదయం జంబూకేశ్వర ఆలయంలో ప్రత్యేక యాగాలు పూజలు చేస్తూ సాయంత్రం అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, భూమిపూజలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు..రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఆహ్వానం మేరకు నేడు నియోజకవర్గంలోని గోనబావి వద్ద గత ప్రభుత్వంలో ఆగిపోయిన బాలికల గురుకుల పాఠశాల భవనాలకు 12 కోట్ల రూపాయలతో పనులు పునఃప్రారంబానికి ముఖ్యఅతిథులుగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హాజరై పునఃప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాల జీవనాడి అయిన బీటీపీ ప్రాజెక్టు ను ముఖ్యమంత్రి దగ్గర అనేక మార్లు తిరిగి ఒప్పించిన ఘనత కాలువ శ్రీనివాసులు కే దక్కుతుందన్నారు..ఈ ప్రాంతంలో కాలువ శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తుండటం ప్రజల అదృష్టమని అభివృద్ధి చేయడం కోసం నిరంతరం అధికారుల దగ్గర నుంచి ముఖ్యమంత్రి వరకు తిరిగి చేయడం ఆయన నైజమని, ఆయన్ను చూసి మేము కూడా అభివృద్ధి చేస్తున్నామని, బీటీపీ కాలువ పూర్తికావడం ఒక్కటే కాదని ప్రతి చెరువుకు నీళ్లు ఇస్తేనే రైతులకు మేలు జరుగుతుందని ఆ విషయాన్ని కూడా ముఖ్యమంత్రి తో చర్చించి పూర్తి అయ్యేలా చూడాలని కోరుకుంటున్నాను అన్నారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బమ్మ

- నాయకులు, మహిళా నాయకురాళ్ళతో కలిసి వెంకటాపురంలో ఎమ్మెల్యేతో మర్యాదపూర్వక భేటీ
- తనకు పదవి వచ్చేలా చేసినందుకు కృతజ్ఞతలు
- పార్టీ కోసం మరింత బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే సునీత సూచన







**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 19** :ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన పాళ్యం రామసుబ్బమ్మ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో భేటీ అయ్యారు. రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతను మండల నాయకులు, నియోజకవర్గం మహిళా నాయకురాళ్లతో వెళ్లి ఆమె ప్రత్యేకంగా కలిశారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి పంచాయితీ నామాల గ్రామానికి చెందిన పాళ్యం రామసుబ్బమ్మ గారు పార్టీలో మహిళా విభాగంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో ప్రశాంతి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా మరియు హిందూపురం పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. తాజాగా ఆమె రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నేపథ్యంలో మహిళా నాయకులు, మండల నియోజకవర్గ నాయకులతో పాటు వెంకటాపురం వచ్చి ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి వచ్చేలా చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తో పాటు పార్టీకి మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తానని రామసుబ్బమ్మ అన్నారు. పార్టీలో మరింత కీలకంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని జనంలోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఈ పదవి పార్టీ ఎంతో నమ్మకంతో మీకు ఇచ్చిందని... దానిని నిలబెట్టుకునేలా పనిచేయాలన్నారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని

- రేపటి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్బంగా మెగా రక్తదానం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే
- మంత్రికి ఘన సన్మానం చేసిన ఎమ్మెల్యే, యాదవ్ సోదరులు










**కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 19** : కళ్యాణదుర్గం పట్టణానికి విచ్చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ, కూటమి నాయకులు..రేపటి రోజున విజనరి లీడర్, ప్రపంచ మేధావి, అభివృద్ధి ప్రధాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా ప్రజావేదిక నందు ఘనంగా వేడుకలతో పాటు మెగా రక్త దాన శిబిరం కోసం చేసిన ఏర్పాట్లను, ప్రజావేదికను మంత్రి సత్యకుమార్ యాదవ్ కి చూపించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. ఇంట్లో భోజనం అనంతరం మంత్రి కి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఘనంగా సన్మానం చేయగా, యాదవ సోదరులు మంత్రికి సన్మానం చేయటం జరిగింది..

# మనసున్న మహారాజు... కష్టజీవుల మధ్య మమేకమైన మంత్రి సత్యకుమార్ యాదవ్

- కూలీలతో నేలపై కూర్చుని భోజనం... నిరాడంబరతకు నిదర్శనం
- కష్టజీవుల కంచంలో ఆప్యాయత వడ్డించిన జననేత





**ముదిగుబ్బ, కదిలించే వార్త, ఏప్రిల్ 19:**- ప్రజల మధ్యే జీవించే నిజమైన నాయకుడిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ముదిగుబ్బ మండలం బూదనంపల్లి గ్రామంలో పర్యటించిన సందర్భంగా మంత్రి కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా, అక్కడ కష్టపడుతున్న రైతు కూలీలతో మమేకమై అందరినీ ఆకట్టుకున్నారు. ఫీడర్ (లింక్) ఛానల్ నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశంలో కూలీలు ఎండను లెక్కచేయకుండా కష్టపడుతుండటం గమనించిన మంత్రి, వెంటనే వారితో కలిసిపోయి నేలపై కూర్చుని వారితో కలిసి భోజనం చేశారు. కూలీలు తెచ్చుకున్న సాధారణ చద్దన్నాన్ని ఎంతో ఆప్యాయంగా స్వీకరించి, వారితో కలిసి ఆరగించడం ద్వారా తనలోని వినయాన్ని, నిరాడంబరతను ప్రతిబింబించారు. సాధారణంగా రాజకీయ నాయకులు అంటే కాన్వాయ్‌లు, భద్రతా ఏర్పాట్లు, ప్రత్యేక సదుపాయాలు గుర్తుకు వస్తాయి. కానీ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాత్రం ఆ హోదాను పక్కన పెట్టి, సామాన్యుల్లో సామాన్యుడిగా కలిసిపోవడం ద్వారా ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. కష్టజీవుల మధ్య కూర్చుని వారి కష్టాలను అర్థం చేసుకోవడం, వారి జీవన విధానాన్ని పంచుకోవడం ద్వారా ఆయన నిజమైన ప్రజానాయకుడిగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతు, కూలీ సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. వారి కష్టం విలువైనది. వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే మా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. మంత్రి ఈ నిరాడంబరత, కష్టజీవుల పట్ల చూపిన ఆప్యాయత స్థానిక ప్రజల్లో మంచి స్పందనను తెచ్చింది. ఇలాంటి నాయకుడు ఉండటం మా అదృష్టం అంటూ గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 19 :

కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన దివ్య అనే చిన్నారి కర్ణాటక ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది.స్థానిక నాయకులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు దృష్టికి తీసుకురావడంతో వెంటనే తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి పంపేందుకు వారికి ఆర్థిక సాయం 20 వేల రూపాయలు అందించి ఆసుపత్రికి వెళ్లేందుకు అంబులెన్సు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

## మంత్రి సత్యకుమార్, విప్ కాలువతో కలిసి ప్రభుత్వ హాస్పిటల్లో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని





రాయదుర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 19 :

అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దాతల సహకారంతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తో కలసి ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.

## రెడ్ క్రాస్ సేవలు హర్షణీయం - రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్.




అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 19 :- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలోని రెడ్ క్రాస్ కుల్లాయప్ప కార్నియా రిట్రీవల్ సెంటర్ యొక్క ప్రథమ వార్షికోత్సవం ఆదివారం నగరంలోని జిల్లా పరిషత్ లోని డిపిఆర్సి మీటింగ్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, జిల్లా రెడ్ క్రాస్ చైర్ పర్సన్ కాపు భారతి, జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, డాక్టర్ జగన్ మోహన్, జిల్లా బ్లైండ్నెస్ కంట్రోల్ సొసైటీ ప్రోగ్రామ్ మేనేజర్ సైదన్న శాస్త్రి, మరియు రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు వివిధ స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, అలాగే నేత్రదాతల కుటుంబ సభ్యులు, మరియు కంటి డాక్టర్లు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.- ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ యొక్క కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, వారు చేస్తున్న బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్, మరియు ఇతర కార్యక్రమాలు ఎంతో అవసరమని, గత వారంలోనే రాష్ట్రవ్యాప్తంగా మూడు రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని తెలిపారు. ప్రజలందరూ నేత్రదానం, అలాగే అవయవ దానానికి పెద్ద ఎత్తున ముందుకు రావాలని, ఇప్పటికే అవయవదానం అవసరమైన వారి సంఖ్యతో పోల్చుకుంటే, వారికి అందుతున్న సాయం చాలా తక్కువని తాను మంత్రి అయినప్పటి నుంచి దీనిపైన ప్రత్యేక శ్రద్ధ కనపరిచి కొంత మెరుగు సాధించినప్పటికీ, ఇంకా చేయవలసింది చాలా ఉందని దానికి రెడ్ క్రాస్ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని, దానికి తనవంత సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. అలాగే, కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్నియా సెంటర్ కు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, డాక్టర్ జగన్ మోహన్, మరియు ఇతరులకు తన అభినందనలు తెలిపారు. అలాగే, నేత్రదానానికి సహకరించిన నేత్రదాతల కుటుంబ సభ్యులకు పేరు పేరున అభినందనలు తెలిపారు. ఇలాగే, అందరూ ముందుకు వస్తే మనం త్వరలోనే కార్నియాతో అంధత్వం బాధపడే వారిని పూర్తిగా కంటి చూపు కలిగించే అవకాశం ఉంటుందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, నేత్రదానం అన్నిటికన్నా పవిత్ర దానం అని మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా మరో జన్మ పొందే అవకాశం ఉందని మట్టితో కలిసిపోయే కంటితో వేరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని ఇది చాలా సులభంగా చేసే ప్రక్రియ అని కన్ను మొత్తం తీయరని కేవలం కంటిపైన ఉన్న పొర మాత్రమే తీయడం ద్వారా అది కార్నియా అందత్వంతో బాధపడేవారికి అందించి, వారి జీవితంలో వెలుగులు నింపవచ్చని తెలిపారు. వివిధ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ చేసే సేవా కార్యక్రమాలు చాలా బాగున్నాయని, భవిష్యత్తులో కూడా తమవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ రెడ్ క్రాస్ కి అందజేస్తామని తెలిపారు. రెడ్ క్రాస్ చైర్ పర్సన్ కాపు భారతి మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్నియా కలెక్షన్ సెంటర్ ప్రారంభించే ముందు చాలా మంది తమను నిరుత్సాహపరిచారని, అయినా సరే ధైర్యంగా ముందడుగు వేసి కార్నియా సెంటర్ స్థాపించి కేవలం ఒక సంవత్సరంలోనే 87 మంది నేత్రదాతలు దాదాపు 172 కార్నియాలు అందించి అతి తక్కువ కాలంలోనే 172 మంది జీవితంలో వెలుగులు నింపే అవకాశం కల్పించారని అతి త్వరలోనే ఈ కార్నియా సెంటర్‌ను పూర్తి స్థాయి ఐ బ్యాంకుగా మార్చి తద్వారా స్థానికంగానే కార్నియా అందత్వంతో బాధపడే వారికి స్థానిక హాస్పిటళ్ల ద్వారా కార్నియా ట్రాన్స్లాంటేషన్ చికిత్స చేయవచ్చని తద్వారా ఇక్కడ వారి అందించే నేత్రదానాన్ని మొదటగా స్థానికంగా ఉపయోగించుకుని ఏదైనా ఎక్కువ ఉంటే వాటికి మళ్లీ ఇతర ప్రాంతాలకు కూడా పంపించే అవకాశం ఉందని ఆ దిశగా రెడ్ క్రాస్ ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. తదుపరి నేత్రదాతల కుటుంబసభ్యులను, నేత్రదానానికి సహకరిస్తున్న వివిధ స్వచంద సంస్థల ప్రతినిధులను, ఆర్థికంగా సహకరిస్తున్న దాతలను రెడ్ క్రాస్ ఘనంగా సత్కరించారు.

